సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 09 నవంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





## దొంగ పట్టాలతో భూకబ్జా!

**రూ.8 కోట్లకు పైగా విలువ**

**రెవెన్యూ అధికారులు వెళ్ళినా ఆగని ఆక్రమణ**



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల గ్రామ సమీ పంలో కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఆక్ర మించేందుకు, భూ కబ్జాదా రులు దొంగ పట్టాలతో అధికారులు ఎవరూ లేని సమయంలో జేసీబీలు పెట్టి చదును చేస్తున్నారు. ..మిగతా 2పేజీలో

## క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం పెంచుతాయి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి 8లో



# గౌరవం.. వేతనం.. రెండూ లేవు!

- స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను పట్టించుకోని ప్రభుత్వం?
- 34 నెలలుగా జడ్పీటీసీ సభ్యులకు అందని గౌరవ వేతనం
- ఎంపీటీసీ, ఎంపీపీల వేతనాలు కూడా రెండేళ్ళుగా పెండింగ్
- గౌరవ వేతనం కోసం స్థానిక ప్రజా ప్రతినిధుల ఎదురుచూపులు
- నిధుల లేమితో విడుదల చేయని వైసీపీ ప్రభుత్వం..
- 90 శాతం వైసీపీ వారే కావడంతో పట్టించుకోని ప్రస్తుత కూటమి సర్కార్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా అడుగులేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతినిధులకు మాత్రం గౌరవ వేతనం చెల్లించడం లేదు. జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యుల పట్ల గత ప్రభుత్వంలో ఎదురైన నిర్లక్ష్యమే ప్రస్తుత సర్కార్‌లోనూ కనిపిస్తోంది. రెండున్నరేళ్లుగా గౌరవ వేతనం పెండింగ్‌లో ఉంది. తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమకు చెల్లించే నామమాత్రపు వేతనాలైనా చెల్లించండి మహాప్రభో అంటున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఈ విషయంపై జడ్పీటీసీలు పలు పర్యాయాలు జడ్పీ సీఈఓ దృష్టికి తెచ్చినా ఫలితం లేకుంది. నిధుల లేమితో జగన్ ప్రభుత్వం వీరికి గౌరవ వేతనం ఇవ్వకపోగా.. అత్యధిక భాగం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వైసీపీ వారు కావడంతో కూటమి ప్రభుత్వం గౌరవ వేతనాన్ని విడుదల చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

**ఉమ్మడి కడప జిల్లాలో** 50 మండల పరిషత్తులు ఉన్నాయి. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క జడ్పీటీసీ చొప్పున 50 మంది జడ్పీటీసీలున్నారు. వీరికి నెలకు రూ. 6000 చొప్పున గౌరవ వేతనం చెల్లించాల్సి ఉంది. అయితే వీరికి జనవరి 2023 వరకు మాత్రమే గౌరవ వేతనాన్ని చెల్లించారు. గత 34 నెలలుగా గౌరవ వేతనం కోసం జడ్పీటీసీ సభ్యులు మిగతా 2పేజీలో

## కోట్ల విలువైన భూములను ఎకరా 99 రూపాయలకే

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం - పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**

**పేదలకు విద్య వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం- సాయినాథ్ శర్మ**



7లో

## 40 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

**రెవిన్యూ సిబ్బందికి అప్పగింత**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామం లో40 బస్తాలు రేషన్ బియ్యం పట్టు కొని వాటిని రెవెన్యూ సిబ్బందికి అప్పగించామని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ శివప్రసాద్, ఫుడ్ ఇన్స్పె క్టర్ మహేంద్ర నాథ రెడ్డిలు తెలి పారు. శనివారం మండల పరిధి లోని జిల్లెల్ల ..మిగతా 8పేజీలో

## రైతులకు కష్టాలు

**పొలాలకు వెళ్లేందుకు దారెటు..**

**అధ్వానంగా ఉన్న బాటలు**

**ట్రాక్టర్లు వెళ్ళలేని పరిస్థితి**

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** పొలాలకు వెళ్లేందుకు రైతులకు సరైన రోడ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల కురిసిన వర్షాలకు ట్రాక్టర్లు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది ప్రస్తుతం సాగైనా పంటలకు పురుగు మందులు బీడు పొలాల్లో గడ్డి నివారణమందులు పిచికారి చేయాలంటే ట్రాక్టర్లు ఆదారుల్లో ఎక్కడికి అక్కడ బురదలో ఇరుక్కుపోయే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు వాపోతున్నారు పొలాలకు వెళ్లే మట్టిరోడ్లలో గుంతలు పడి వర్షపు నీరు నిలిచి అద్వానంగా తయారయ్యాయి ఎన్నో ఏళ్లుగా పొలాలకు వెళ్లే రోడ్ల రూపురేఖలు మారడం లేదు మండలంలోని అర్కట వేముల ఎస్సీ కాలనీనుండి అంకాలమ్మ ..మిగతా 2పేజీలో



# రైతులకు కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

దేవళం మీదుగా పొలాలకు వెళ్లే బాడు దావ బాట అస్తవ్యస్తంగా తయారయింది ఎస్సీ కాలనీ నుండి ట్రాక్టర్లు వంకమీదుగా ముందుకు వెళ్ళని పరిస్థితి ఏర్పడింది ఈ దారి గుండా సాగు భూములు అధికంగా ఉన్నాయి మట్టి దారి కావడంతో చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారుతోంది పొలాలకు వెళ్లే ఈ దారిని మండల కేంద్రమైన రాజుపాళెంవద్ద పొరుగున ఉన్న మండల కేంద్రమైన దువ్వూరు రోడ్డుకుకు అనుసంధానంగా ఉంది గతంలో ఈ పొలాలకు వెళ్లే రగదారిని అభివృద్ధిపరిచేందుకు ప్రణాళికలు రూపొందించిన ఆచరణలో సాధ్యం కావడం లేదునిధుల లేమితో నిలిచిపోతుంది సోమాపురం నుండి మడువంక మీదుగా బాడుదావ,రెడ్డి కుంట వరకు రోడ్డు వర్షాలతో గుంతల మయంగా మారిపోయింది పొలాలకు వెళ్లేందుకు ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది రైతుల పరిస్థితిని గమనించి ఈ రెండు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ఈ గ్రామాల రైతులువిజ్ఞప్తి చేస్తున్నారు

# దొంగ పట్టాలతో భూకబ్జా!

(మొదటి పేజీ తరువాయి)



వీరిపై తక్షణమే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు ఆరోపి స్తున్నారు. మండలంలోని కత్తెర గండ్ల పొలం సర్వేనెంబర్ 2118లో విస్తీర్ణం:11-61 జిరాయితీ పట్టా సీలింగ్ ల్యాం డ్ లో 8 మంది ఎస్టీలకు ఒక్కొక్కరికి 0.85సెంట్ల చొప్పున 1984లోపట్టాలు ఇచ్చారని శనివారం ఇదేచ్చగా జెసిబిలతో చదును చేస్తున్నారు. సుమారు ఈ భూమి 8 కోట్ల నుంచి 12 కోట్ల వరకు విలువ చేస్తుందని తెలుస్తోంది..ఈ భారీ భూ కుంభకోణంలో కాశినాయన మండలంలోని కొందరు టిడిపి నాయకుల హస్తం ఉన్నట్లు సమాచారం.ఈ విషయం రెవెన్యూ అధికారులకు సమా చారం తెలిసినకూడా గ్రామ రెవెన్యూ అధికారి అక్కడికి వెళ్లి పనులను మాత్రం ఆపడం లేదని తెలుస్తోంది..ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూ ఆక్రమణదారుల నుండి భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## చల్లా వారి నామకరణ మహోత్సవానికి హాజరైన జడ్పీటీసీ బయపురెడ్డి, యువనాయకులు పవన్ రెడ్డి



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మనువరాలు,ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,కడప జిల్లా మేఘ కంపెనీ జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ గౌతమి దంపతుల పెద్ద కుమార్తె వర్షిక అక్షరాభ్యాసం, చిన్న కుమార్తె (జగతి) నామకరణ,బారసాల కార్యక్రమం బచ్చయ్యగారిపల్లి వారి స్వగృహం నందు ఈ కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది.ఈ కార్యక్రమం పురోహితులు గడియారం కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ కార్యక్రమంకి వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి, వేముల మండల వైకాపా యువనాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మండి మా పీరా పాల్గొని చిన్నారుల ను ఆశీర్వదించారు.చిన్నారులను ఆశీర్వదించిన వారిలో చల్లా శ్రీనివాసులు, సుదర్శన్,శివరామకృష్ణయ్య, అరుణ్, యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,లాయర్ హరినాథ్‌రెడ్డి, కిరణ్ రెడ్డి, గంగిరెడ్డి, రాఘవ రెడ్డి, సుబ్బా రెడ్డి, బలిరెడ్డి,చిన్న సుబ్బారెడ్డి,సుదీర్, రమేష్,రాఘవా, మణి కంఠ,నాగప్ప, సహదేవ,శేఖర్, రాజా పలువురు పాల్గొన్నారు.

# గౌరవం.. వేతనమూ.. రెండూ లేవు!

(మొదటి పేజీ తరువాయి)

ఎదురుచూస్తున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు నెలకు రూ.40,000 చెల్లిస్తారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు మాత్రం డిసెంబర్ నెల 2024 వరకు వేతనాలు చెల్లించినట్లు తెలుస్తోంది. ఛైర్మన్‌కు కూడా ఏడాది కాలానికి సంబంధించి గౌరవ వేతనం చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. జిల్లాలో 559 మంది ఎంపీటీసీ సభ్యులు ఎన్నికయ్యారు. వీరికి ప్రభుత్వం నెలకు 3,000 రూపాయల వంతున గౌరవ వేతనం చెల్లించాల్సి ఉంది. వీరికి 2023 సంవత్సరం డిసెంబర్ నెల వరకు మాత్రమే గౌరవ వేతనం అందింది. రెండేళ్ళు గడిచిపోతోంది. వీరికి గౌరవ వేతనం చెల్లించడం లేదు. అలాగే జిల్లాలో 50 మంది మండల పరిషత్ అధ్యక్షులు ఉన్నారు. ఇందులో ఒకటి అరా ఖాళీలున్నాయి. వీరికి నెలకు రూ.6,000 గౌరవ వేతనంగా చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. అయితే, గత రెండేళ్ళుగా వీరికి గౌరవ వేతనం చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. పలువురు తమకు గౌరవ వేతనం ఎప్పుడు విడుదల అవుతుందంటూ మండల పరిషత్ అధికారులను వాకబు చేస్తున్నారు.

**గత ప్రభుత్వ బాటలోనే కూటమి..**

గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ ఎత్తున అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. పోలీసుల అండతో అప్పటి ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్నికలలో నిర్వహిస్తోందని తెలుగుదేశం పార్టీ పలు చోట్ల స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించింది. దీంతో ఎన్నికల బరిలో వైసీపీ పార్టీ మాత్రమే మిగిలింది. రాష్ట్రంలో 90 శాతం మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైసీపీ వారే ఎన్నికయ్యారు. ఇందులో అత్యధిక శాతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే గత ప్రభుత్వం నిధుల లేమి కారణంగా చూపి గౌరవ వేతనాలను పెండింగ్‌లో ఉంచింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా జడ్పీటీసీ, ఎంపీటీసీలు, ఎంపీపీల గౌరవ వేతనం విషయం పట్టించుకోవడం లేదు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగకపోవడం ఒక కారణం అయితే, ఈ ఎన్నికలలో ఏకపక్షంగా అత్యధికమంది వైసీపీ అభ్యర్థులు గెలవడం మరో కారణంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయం పట్టించుకోలేదు. ప్రస్తుతం మండలాల్లో మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు కార్యాలయాలకు రావడమే తగ్గించేశారు. అభివృద్ధి కార్యక్రమాలు సంబంధిత శాసనసభ్యుల కనుసన్నల్లో నడుస్తున్నాయి. వైసీపీ పాలనలో అభివృద్ధి కార్యక్రమాలకు ఏమాత్రం నిధులు మంజూరు కాలేదు. ప్రస్తుతం నిధులు మంజూరు అవుతున్నా, మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యుల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోవడం లేదు. ఫలితంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం లేదు. తాము ప్రజా ప్రతినిధులం అన్న విషయం చాలా మంది మరచిపోయారు. పైగా గౌరవ వేతనం కూడా సకాలంలో అందడం లేదు. జడ్పీటీసీ సభ్యులు మొక్కుబడిగా జిల్లా పరిషత్ సమావేశాలకు, స్థాయి సంఘ సమావేశాలకు హాజరవుతున్నారు. అలాగే మండల స్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మండల పరిషత్ సమావేశానికి వచ్చి సంతకం చేసి వెళుతున్నారు. మండల పరిషత్ కాదు సమావేశాలలో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఏవి రావడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే జిల్లాలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆమడ దూరంలో ఉన్నారు. వేతనాల విషయమై ఒక జడ్పీటీసీ మాట్లాడుతూ.. తాము ఎన్నికైన కొత్తలో గౌరవ వేతనం వచ్చిందని, తరువాత రాలేదన్నారు. చాలాసార్లు జడ్పీ సమావేశాల్లో ప్రస్తావించినా ఫలితం లేకపోయింది. గౌరవ వేతనం అనేది ఒకటి ఉన్న విషయాన్ని కూడా మరచిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లాస్థాయి స్కిల్ పోటీలలో మైదుకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజయం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్లు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మైదుకూరు జిల్లా పరిషత్ పాఠశాల (ఎస్) విద్యార్థులు బిఎఫ్ ఎస్ ఐ వొకేషనల్ ట్రేడ్ విభాగంలో అద్భుత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఎస్.ఎమ్.డి. తాజ్ హుస్సేన్, అర్జిగారి నరసింహ మరియు ఎం.వెంకట చందును అభినందించి ఏపీసీ నిత్యానంద రాజులు, జీసీడీవో దార్లా రూతు, ఆరోగ్య మేరీ, మరియు ఇతర జ్యూరీ సభ్యుల చేతుల మీదుగా మొమెంటోలు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహమ్మద్,మైదుకూరు మండల విద్యాశాఖ అధికారులు పద్మలత మరియు నరహరి శర్మ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ విద్యార్థులపై సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ వొకేషనల్ ట్రైనర్ బోడిపల్లి తేజ, ఐటీ%ఇఐటీఇ ట్రైనర్ జెర్రీ గురుమోహన్ మరియు ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ ఎస్.మధురిమా విద్యార్థులను సమన్వయం చేసి విజయానికి దారి చూపినందుకు అందరి ప్రశంసలు అందుకున్నారు.రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీలు ఈ నెల 14 న సమగ్ర శిక్షా ప్రధాన కార్యాలయం,విజయవాడ నందు నిర్వహించబడనున్నాయని. తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనిపెంట హెడ్ మాస్టర్ గురవయ్య, గోశెట్టి రాంమోహన్, తవ్వ ఓబుళరెడ్డి, పద్మనాబాయ్య,బాబు, పద్మజ, నీరజ, లక్ష్మి నారాయణమ్మ, ధనలక్ష్మి, స్వర్ణలత,స్వర్ణలక్ష్మి, తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ సన్నిధి ఆవరణంలో వేదమంత్రాలు నడుమ శనేశ్వర విగ్రహ ప్రతిష్ట!





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీ సమీపంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ ఆలయ సన్నిధిలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో శనీశ్వరుని , కాలభైరవ విగ్రహ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు వద్దిబోయిన యానాద్ రెడ్డి శ్రీమతి లక్ష్మీనరసమ్మ వారి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ శర్మ ఆలయ అర్చకులు చెరువు శ్రీనివాస్ శర్మ సూర్యోదయ పూర్వము పండితులు వేదమంత్రోత్సవాల నడుమ అత్యంత వైభవముగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకుల చేతుల మీదుగా నూతన శనీశ్వరు ని కాలభైరవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి ప్రతిష్టా కార్యక్రమాలలో పాల్గొన్న మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రపోధముగా సిద్ధవటం పరిసర ప్రాంతాలలో శనీశ్వర దేవాలయం ఒకటే ఉన్నదని అక్కడికి వెళ్లి స్వామివారికి పూజా కార్యక్రమం చేసేందుకు భక్తులు ఇబ్బందులకు గురవుతున్న అనే సంకల్పముతో బద్వేల్ పట్టణానికి చెందిన దత్తాత్రేయ ఆలయ నిర్వాహకులు గుడి సన్నిధి సమీపంలో శ్రీ శనీశ్వరుని విగ్రహము అదేవిధంగా కాలభైరవుని విగ్రహాన్ని ప్రతిష్టించడం చాలా సంతోషకరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు యానాదిరెడ్డి మాట్లాడుతూ భక్తులకు శనీశ్వరుని దర్శించుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి రావాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంకల్పముతో తెలుగు గంగ కాలనీలోని శ్రీ దత్తాత్రేయ ఆలయ సన్నిధిలో నూతన విగ్రహ ప్రతిష్టలను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ ప్రదీప్ శర్మ ఆలయ అర్చకులు చెరువు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గత మూడు రోజులు అత్యంత వైభవముగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల నిర్ణయం మేరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసిన అనంతరం వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నూమస్తు వెంకటేశ్వరరావు ధర్మపత్ని నాగ పార్వతి రూపరాజు శ్రీనివాసరావు ధర్మ పత్ని స్వర్ణలత సతీష్ కుమార్ లలితమ్మ ఉమా గాయత్రి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎగువ రామాపురం ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మెర్సీ మాలిని ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏజెంట్లు పోలింగ్ కేంద్రంలో ఏ విధంగా వ్యవహరిస్తారు. ఎన్నికల అధికారులు ఏ విధంగా ఎన్నికల నిర్వహిస్తారు. ఓటర్లు ఏ విధంగా ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఓటు హక్కు వినియోగించు కున్న ఓటర్ స్లిప్పును ఎక్కడ భద్రపరుస్తారు. అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు కోసమే కోటి సంతకాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పిల్లల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టడం జరిగిందని బివిఎస్సార్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డిఅన్నారు పిల్లల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టడం జరిగిందని బివిఎస్సార్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఆయన సూర్య విలేకరితో మాట్లాడారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా మన పిల్లల భవిష్యత్తును కూటమి ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల లను తీసుకువచ్చారన్నారు ఐదు కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి తరగతులను ప్రారంభించారన్నారు. మిగిలిన కాలేజీలు కూడా 60 శాతానికి పైగా నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని కుట్ర చేస్తుందన్నారు. అందువల్ల వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం వరకు పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. గ్రామాలలో ప్రజలు మహిళలు వృద్ధులు సైతం స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు.

## మాక్ అసెంబ్లీకి ఎర్రగుంట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 సందర్భంగా తలపెట్టిన విద్యార్థుల మాక్ అసెంబ్లీకి ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.సంగీత ఎంపికయింది. శనివారం జిల్లా స్థాయిలో మాక్ అసెంబ్లీ పోటీలు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జార్జి కో-ఆపరేటివ్ క్లబ్ లో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిపక్షం, పాలకపక్షం మంత్రుల తరహాలో ఉత్తర ప్రత్యుత్తరాలు విద్యార్థులు మధ్య జరిగింది. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆరు మండలాల విద్యార్థులు మాక్ అసెంబ్లీ పోటీలలో పాల్గొన్నారు. ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న ఎం.సంగీత అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో జరిగే మాక్ అసెంబ్లీ శాసనసభ్యురాలుగా ఎంపికయింది. విద్యార్థిని ఎంపిక పట్ల మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి2 రామాంజనేయ రెడ్డి లతోపాటు ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సునీత, తుపాకుల చంద్ర ఓబుల రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# సచివాలయం-3లో "కోటి సంతకాల" కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో శనివారం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరుమామిళ్ల మండల కన్వీనర్ సీఎం భాష ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి రాజీవ్ బాష మరియు మూడు నాలుగు సచివాలయాల అబ్జర్వర్ రామయ్య లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలు ఉండేవని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వైద్యంపై ప్రత్యేక చొరవ చూపారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కేవలం మూడు సంవత్సరాల కాలం వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను ప్రవేశపెట్టారని, అందులో 5 వైద్య కళాశాలలు ప్రారంభమయ్యా అని తెలిపారు. కానీ కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయుటకు జీవో ఇవ్వడం చాలా దుర్మార్గమైన కార్యక్రమం అన్నారు. అలా చేయడం వలన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది అన్నారు. ప్రైవేటు పరం చేయడం వలన ఆసుపత్రులకు వెళ్లాలన్న, వైద్య విద్య పూర్తి చేయాలన్న అధిక మొత్తంలో డబ్బులు పెట్టవలసి వస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్కరూ కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇసాక్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మనీ, బూత్ కన్వీనర్లు, వార్డు మెంబర్లు గురవయ్య సుబ్బారావు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శమూర్తి.. శ్రీశ్రీ భక్త కనక దాసు

**భక్త కనకదాసు జయంత్యుత్సవ సభలో..**
**జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** తత్వవేత్త, కవి, సంగీత కారుడు, స్వరకర్త అయిన "భక్త కనక దాసు".. సమాజాన్నే కాక భగవంతుణ్ణి సైతం మెప్పించిన ఆదర్శ మూర్తి అని.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీ భక్త కనకదాసు జయంత్యుత్సవ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడుతోపాటు ఎస్డీసి వెంకటపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. భారతీయ తత్వవేత్త, కవి, సంగీతకారుడు, స్వరకర్త అయిన కనక దాసు కర్ణాటక సంగీతం కోసం ఎనలేని సేవ చేశారన్నారు. కర్ణాటకలో జన్మించిన ఆయన మంచి విద్యావంతులుగా సమాజాన్ని అన్నికోణాల్లో సూక్ష్మ పరిశీలన చేశారన్నారు. చిన్న వయసులోనే నరసింహ స్తోత్రం, రామ ధ్యాన మంత్రం, మోహన తరంగిని అనే కవిత్వాలను రచించారన్నారు. సాధారణ కన్నడ భాషలో కనకదాసు ఎన్నో కీర్తనలను రచించి ఆలపించారన్నారు. కీర్తనలు రచిస్తూ.. వేదంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడిగా ఆయన పేరు గడించారన్నారు. కనకదాసు సైన్యంలో కూడా పని చేసినట్లు అతని కీర్తనలు ఆధారంగా తెలుస్తోందన్నారు. ఒకసారి యుద్ధంలో తీవ్రంగా గాయపడిన కనకదాసు అనూహ్య రీతిలో ప్రమాదం నుండి తప్పించుకుని, ఆ తర్వాత సైన్యం నుండి బయటకు వచ్చి తత్వ జ్ఞానాన్ని అలవరచుకుని కృష్ణ భక్తుడిగా సుప్రసిద్ధులయ్యారన్నారు. కురవ కులానికి చెందిన కనకదాసు కూడా.. అప్పట్లో కుల వివక్షతను ఎదుర్కొన్నారన్నారు. అయితే.. అయిన భక్తికి మెచ్చిన ఆ కృష్ణ భగవానుడే సాక్ష్యాత్తు ఆయనకు ఆలయ ప్రవేశం సుగమం చేయడంతో.. కనకదాసు భక్తి సమాజంలో ప్రసిద్ధిగాంచిందని.. భక్త కనకదాసు చరితాన్ని గుర్తు చేశారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించిన ముఖ్య అతిధులు.. శ్రీశ్రీ భక్త కనకదాసు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి అమూల్యమైన సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా బిసి వెల్ఫేర్ అధికారులు, బిసి కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ మహోత్సవంలోలో పాల్గొన్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కోటవీధిలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, టీడీపి సీనియర్ నాయకులు పుత్త నరసింహరెడ్డితో కలిసి పాల్గొన్నారు. శ్రీనివాసరెడ్డి, వరద రాజుల రెడ్డి గృహ ప్రవేశ పూజలో పాల్గొని నూతన గృహంలో సుఖశాంతులు, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధి కోసం పరితపించిన లింగమూర్తి

**జీవితమంతా పోరుబాటే – ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిత్యం కరువు కాటకాలు ఆత్మహత్యలు వలసలు, ఉన్న సిమలో,పాలకులు అధికార దాహం కోసం ఎప్పటికప్పుడు వెనక్కి నెట్టి వేయబడుతున్న రాయలసీమ అభివృద్ధి కోసం లింగమూర్తి పరితపించేవాడని, వ్యవసాయం పరిశ్రమల తోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని దానికోసం అహర్నిశలు శ్రమించి పోరాడిన లింగమూర్తి ఆశయాల కోసం పిడికిలి బిగించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. శనివారం లింగమూర్తి మొదటి వర్ధంతి సభ ఆర్ సి పి రాష్ట్ర కార్యాలయం నందు మక్బుల్ భాష అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లింగమూర్తికి ఊహ తెలిసింది మొదలుకొని శ్వాస వీడెంత వరకు ఎర్రజెండా నీడలోనే తన జీవితమంత సాగిందాని, ఉన్నత చదువులు చదివిన ఆయనకు ఉజ్వల భవిష్యత్తును వీడి ఉద్యమ బాటను ఎన్నుకున్నారని, తను ఎన్నుకున్న మార్గం ఎంతోమందికి స్ఫూర్తి నింపిందని, పేద ప్రజలకు అండగా నిలిచారని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాజీ నాయకులు సిద్దయ్య, అర్ సి పి నాయకులు మడగలం ప్రసాద్, తస్లీమ్, లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, వెంకటేశు, బాల చెన్నయ్య, లోకేష్ రెడ్డి, మునిరెడ్డి, ప్రతాపరెడ్డి, విజయ్, రవి, రాజు, శంకరయ్య కరిమును తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** శనివారం కలసపాడు మండలం ఎగువ తంబళ్ల పల్లి పంచాయతీ నందు ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మన పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" డిసి గోవిందరెడ్డి "ఎమ్మెల్సీ , "బద్వేల్ ఎమ్మెల్యే సుధా సూచనల మేరకు మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు అంకన్న గురివి రెడ్డి, చిత్త రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి సింగరయ్య అంకిరెడ్డి సర్పంచ్ సంజయ్ రాజ్ మధుసూదన్ రెడ్డి నారాయణరెడ్డి మరియు ఎగువ తంబళ్లపల్లి పంచాయతీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చెక్కు అందజేత



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, కొత్త గిరియపల్లి గ్రామానికి చెందిన పేర్ల చిన్న మల్లారెడ్డి,, మొయిళ్ళ కాల్వ పంచాయతీ ఎస్ రామాపురం గ్రామానికి చెందిన తొండూరు బాదుల్లా లు గత కొన్ని నెలల క్రితం జరిగిన వాహన ప్రమాదంలో మరణించటం జరిగింది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నటువంటి విషయం అందరికీ తెలిసిందే... ఆ క్రమంలో మరణించిన పేర్ల చిన్న మల్లారెడ్డి భార్య నారాయణమ్మకు, తొండూరు బాదుల్లా భార్య ఫాతిమాకు కమలాపురం శాసనసభ్యులు పి కృష్ణ చైతన్య రెడ్డి శనివారం నాడు వారి ఇరువురికి 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు ఎస్ పి జి ఆర్, నాయకులు అన్నమయ్య, నాగ భూషణ్ రెడ్డి పాల్గొన్నారు..

## కనువిప్పు కలగకపోతే... భావితరానికి పెనుముప్పు

### అమలు కానీ ప్లాస్టిక్ నిషేధం
### ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం కలుషితం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని కబలిస్తుంది విచ్చలవిడి వినియోగంతో వాతావరణం కలుస్తమవుతుంది. ప్లాస్టిక్ వల్ల అనర్థాలు ఎన్నో ప్రజలకు వాటి మీద అవగాహన లేక దాని వినియోగం మాత్రం ఆగడం లేదు. పర్యావరణ దృష్ట్యా పట్టణ ప్రాంతాలలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాలు. వినియోగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలోనే నిషేధం విధించిన కడప పట్టణంలో మాత్రం అది అమలు కాలేదు. దీంతో మురుగునీటి కాలువలు. రహదారులు. బహిరంగ ప్రాంతాలలో టన్నులకొద్ది సింగల్ వాడకం ప్లాస్టిక్ సంచులు, కవర్లు పేరుకుపోయి అపరిశుభ్రతకు దారితీస్తుంది. సింగల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు వినియోగంతో మురికినీటి కాలువలు తాగునీటి వనరులు, కాళీ ప్రదేశాల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో వర్షాకాలంలో తాగునీరు కలుషితం అవుతుంది. ప్లాస్టిక్ కవర్లు, కప్పులను వేడి పానీయాలు, పదార్థాలు నిల్వ ఉంచి తాగడంతో క్యాన్సర్ సంక్రమిస్తుందని ఆరోగ్య నిపుణులు, సంస్థలు సూచిస్తున్నాయి. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రథమంగా పట్టణాలలో ప్లాస్టిక్ నిషేధించాలని ప్రభుత్వం పురపాలక, నగరపాలక సంఘాలకు సూచించింది.

**మద్యం దుకాణాల వద్ద విచ్చలవిడిగా..**

కడప నగరంలోని అనేక ప్రాంతాలలో ఉన్న ప్రతి మద్యం దుకాణం దగ్గర అన్నదికారికంగా కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడే ప్లాస్టిక్ వాటర్ ప్యాకెట్లు ఇతర తినబండారాలు అమ్మకాలు సాగిస్తున్నారు. కాళీ ప్లాస్టిక్ వ్యర్థాలను సమీపంలోని కాలువలు, పరిసరాలలో పడేస్తున్నారు. చేపలు, మాంసం మార్కెట్, ఇతర వ్యాపార దుకాణాల్లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం అధికంగా ఉంది. కడప నగరంలో ప్రధానంగా వైవి స్ట్రీట్, బి కే యం స్ట్రీట్, లాంటి అనేక ప్రాంతాలలో ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు ప్రతినెల జోరుగా నెలకు లక్షల రూపాయల వ్యాపారం లావాదేవీలు కొనసాగుతున్న నగరపాలక సంస్థ అధికారులు మాత్రం ప్లాస్టిక్ వ్యాపారస్తులతో కుమ్మక్కై లంచాల మత్తులో నిద్రపోతున్నారన్న విమర్శలు లేకపోలేదు. తూతూ మంత్రంగా చిన్నచిన్న దుకాణాల పైన దాడులు చేయడమే తప్ప మరెప్పుడైనా పెద్ద వ్యాపారస్తుల దగ్గర తనిఖీలు చేసిన పాపన పోలేదు. గతంలో ప్లాస్టిక్ కవర్లు నిషేధించడం కోసం ప్రత్యేకంగా ఒక టీమును ఏర్పాటు చేసిన వారు సైతం బడా వ్యాపారస్తుల ఏజెన్సీలలో తనిఖీలు నామమాత్రంగానే చేస్తున్నారన్న విమర్శలు లేవనెత్తుతున్నాయి. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు పట్టణ ప్రణాళిక, శానిటేషన్ సిబ్బంది, ప్లాస్టిక్ అమ్మకాలు జరిపే దుకాణాలు పరిశీలించి జరిమానా విధించాలని ప్లాస్టిక్ సంచులు ఇతర సామాగ్రి రోడ్ల పక్కన పరిసరాలు కాలువల వెంట పడేయకుండా బుట్టలో నింపేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ ప్లాస్టిక్ కవర్లు నిషేధం పైన దృష్టి సాదించి చర్యలు తీసుకోకపోతే భావితరానికి ప్లాస్టిక్ పెనుముప్పుగా మారుతుంది.

## ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సాధన కారి రంతు నేడు అనగా 9వతేది విజయవాడలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రితీశ్ రెడ్డి యువసేన నాయకుడు గోడి వినోద్ కుమార్ రెడ్డి ఆది బోయిన మనోజ్ కుమార్ యాదవ్ పోకల వెంగళ రాయుడు వల్లూరి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.. ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఇలాంటి పదవులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

## రిమ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** రిమ్స్ జనరల్ హాస్పిటల్ రేడియాలజీ విభాగంలో శనివారం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సుశీల, ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేడియాలజీ ఆవిష్కర్త సర్ విల్హెల్మ్ రాంట్జెన్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎక్స్‌రేలు ఎలా కనుగొనబడ్డాయి, రేడియాలజీ రంగం అభివృద్ధి ఎలా సాగింది అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను నిర్వహించారు. రేడియాలజీ విభాగంలో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సుశీల సూచించారు. ఈ కార్యక్రమంలో రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ శారద, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్ర నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డేవిడ్, పీజీ విద్యార్థులు, రేడియోగ్రాఫర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గంలోని వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభుశ్రీలక్ష్మీనరసింహస్వామికి కార్తీక మాసం పూజాభిషేకాలను వైభవంగా శనివారం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కాయ కర్పూరం అర్పించారు. అనంతరం దేవత ఆమూర్తులకు ప్రత్యేక అలంకరించారు. భక్తులు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు, చీడ,పీడ గ్రహ దొషాలు,అనుకున్న సమయంలో తొలగిపోతుంది అని తెలిపారు, కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా స్వామివారి ఆలయం నందు సాయంత్రం 6: 00 గంటలకి కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించబడును,కావున భక్తులందరూ సకుటుంబ సమేతంగా స్వామివారి పూజా కార్యక్రమం,కోటి దీపోత్సవంలో పాల్గొని స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలిపారు.



### కార్తీక మాసం పూజాభిషేకాలు

దీపోత్సవ కార్యక్రమంలో ఎటువంటి రుసుము చెల్లించిన అవసరం లేదు,ఆలయ నిర్వాహకులు 365 ఒత్తులు సెట్ కర్పూరం ను ఉచితం గా అందించబడును అని తెలిపారు తదుపరి వల్లేర వారి పల్లె గ్రామానికి చెందిన మూరం రెడ్డి సుబ్బారామిరెడ్డి ధర్మపత్ని రమణమ్మ అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** విద్యార్థినిలు చదువుల్లో రానించి ఉన్నతస్థాయికీ ఎదగాలని జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ ఆకాంక్షించారు. శనివారం చక్రాయపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యాలయ తాత్కాలిక ఇంఛార్జీ అమృతతో కలిసి సమస్యలు, సౌకర్యాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఆరాతీసారు. ఈ విద్యాలయంలో దాదాపు 250 మంది విద్యార్థినిలు చదువుతున్నారని, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యాలయ ఇంఛార్జీ తెలిపారు. అలాగే ఆర్ఓ వాటర్ ఒక్కటే ఉందని, ఇది విధ్యార్థులకు సరిపోవడం లేదని, మరోకటి అవసరం పడుతుందన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు విధ్యార్థుల చదువుకు ఇన్వర్టర్ అవసరమని, విద్యాలయ పరిసరాల్లో విషపురుగులు సంచరిస్తున్నాయని, దీంతో సోలార్ బల్బుల ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పై సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎలాంటి విషమ సంఘటనలు జరగకుండా విద్యార్థినిల బధ్రతపై పూర్తి దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వీరి బధ్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే తమ ఉద్యోగాలకు బధ్రత ఉండదన్నారు. అంతేకాకుండా విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడి వీరి విద్యాభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనసేన యువనేత నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు మార్కెట్ యార్డ్‌కు నందిపల్లి చెక్ పోస్ట్ అనుసంధానం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం నందిపల్లె సమీపంలోని మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ గతంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ ఆధీనంలో ఉండేదని నేడు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో ఆ చెక్ పోస్ట్ ను మైదుకూరు మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ కు అనుసంధానం చేయడం జరిగిందని మైదుకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఏ.పి రవీంద్ర తెలిపారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ నందిపల్లి చెక్ పోస్ట్ పైన గతంలో ఎవరు కూడా దృష్టి సారించకపోవడంతో బద్వేల్ పరిధిలో కొనసాగేదని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టి సారించి బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని చెక్ పోస్ట్ తమకు చెందినదని అధికారులతో కనుక వెంటనే వారిని కాళీ చేపించి ఆ స్థానం లో మైదుకూరు యార్డ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలనీ అధికారులతో మాట్లాడి మైదుకూరు మార్కెట్ యార్డ్ కు అనుసంధానం చేయంచ్చినారు . నేడు మైదుకూరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నందిపల్లె చెక్ పోస్ట్ నిర్మాణం జరుగుతుందని త్వరలో అధికారికంగా ప్రారంబించడం జరుగుతుందాన్నారు. దీని వల్ల మైదుకూరు మార్కెట్ యార్డ్ కు మరింత ఆదాయం పెరుగుతుందని రవీంద్ర హార్శ్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, డైరెక్టర్ లు మరియు సిబ్బంది ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అంజన్నకు విశేష పూజలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు మాట్లాడుతూ కార్తీక మాసంలో ఉదయాన్నే చన్నీటి స్నానమాచరించి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ వద్దు... ఆరోగ్యమే ముద్దు

## డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగిద్దాం
## బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** యువతడ్రగ్స్ బారిన పడ వద్దు...ఆరోగ్యమే ముద్దుడ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగిద్దాంబద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప పిలుపునిచ్చారు. డ్రగ్స్ నివారించేందుకుడివైఎఫ్ఐ పంతం..డ్రగ్స్ నివారణ కొరకు నిరంతరం ప్రజలలో అవగాహన కలిగించేందుకు డివైఎఫ్ ఐ నాయకులు నడుము బిగించడం ఎంతో సంతోషదాయకమని అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మహమ్మారి అయిన మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నడుం బిగిద్దామని అన్నారు. శనివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ముద్రించిన డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం పోస్టర్స్ ను ఈరోజు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ నందు అర్బన్ సీఐ లింగప్ప చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. పవర్ స్టార్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అన్నారు యువతకు అవేర్నెస్ కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వానికి అభినందనలు తెలిపారు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి వంటి వాటికి బానిసవుతున్నారని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు డ్రగ్స్ గంజాయి వాడిన అమ్మిన నేరమని దానికి కఠిన శిక్షలు ఉన్నాయని వారన్నారు కావున యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దామని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కాదు యువతకు చైతన్యపరిచే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు డ్రగ్స్ గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అన్నారు అందరికీ విద్య అందరికీ ఉపాధి లక్ష్యంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ముందుకు సాగడం జరుగుతుందని యువత అందరం కలిసి డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదామని అన్నారు దీనిపై భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా సదస్సులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్, ఉపాధ్యక్షులు ఎస్కే ఖలీల్ భాషా డివైఎఫ్ఐ మహిళా కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా పాల్గొన్నారు.

# విధులు ఎగ్గొట్టి విహారయాత్రలో ఉపాధ్యాయులు

## వారి స్థానంలో డిప్యూటేషన్ పై ఇతర పాఠశాలల టీచర్లు

## వారి పై చర్యలు తీసుకోవాలని డీఈవోకు వినతి



విధులకు ఎగనామం పెట్టి విహార యాత్రలో విహరిస్తున్న ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలలను శనివారం ఉదయం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాను ప్రభావం చేత విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా పాఠశాలకు మూడు రోజులు సెలవులు ప్రకటించారని, వాటి స్థానంలో కాంపెన్సేటరీ గా రెండవ శనివారాన్ని పని దినంగా పేర్కొంటూ జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలు పాఠశాలలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే విద్యాశాఖ అధికారి ఆదేశాలను బేఖాతారు చేస్తూ మైదుకూరు మండలం, నంద్యాలపేట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పది పాఠశాలలు చెందిన ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా సెలవులు పెట్టి రెండు రోజులపాటు విహారయాత్రకు బయలుదేరారన్నారు. వీరి స్థానంలో మండల పరిధిలోని కొంతమంది ఉపాధ్యాయులను, సీఆర్పీలను విహారయాత్రకు వెళ్లిన వారి స్థానంలో డిప్యూటేషన్ పై విధులు కేటాయించారన్నారు. నిబంధనల ప్రకారం ఒక పాఠశాలలో 50 శాతానికి మించి ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ మైదుకూరు మండల విద్యాశాఖాధికారి పద్మలత నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. నంద్యాలం పేట క్లస్టర్ పరిధిలోని జాండ్లవరం, ఎన్.పెద్దశెట్టిపల్లి, నంద్యాలం పేట స్పెషల్, శివపురం హెచ్ డబ్ల్యు, ఎన్.ఎర్రబల్లి ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయులు పనిచేస్తున్నప్పటికీ అందరూ ఒకేసారి సెలవు పెట్టి విహారయాత్రకు వెళ్లారన్నారు. వీరితోపాటు సోమయాజుల పల్లె, గంగాయ పల్లె, ముత్తరాయపల్లె పాఠశాలలో ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, నిబంధనలకు విరుద్ధంగా వీరందరూ కూడా ఒకేసారి సెలవు పెట్టారన్నారు. వీరికి ప్రత్యామ్నాయంగా నంద్యాలం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మోడల్ ప్రాథమిక తరగతులకు ఒక పిఎస్ హెచ్ఎం, మరో ముగ్గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఉండగా, వీరిలో ఒక ఉపాధ్యాయుడు విహారయాత్రకు వెళ్ళగా, ఈ పాఠశాలలో ఒక్క పీఎస్ హెచ్ఎం ను మాత్రమే ఉంచి, మిగతా ఇద్దరిని విహార యాత్రకు వెళ్లిన వారి స్థానంలో డిప్యూటేషన్ పై నియమించారని పేర్కొన్నారు. దీంతోపాటు మండల పరిధిలోని ఇతర కాంప్లెక్స్ లకు చెందిన ఉపాధ్యాయులను సైతం ఉత్సలవరం ప్రాథమిక పాఠశాల నుండి ఇద్దరినీ, శెట్టివారిపల్లె ప్రాథమిక పాఠశాల నుండి మరో ఇద్దరిని, మండల పరిధిలోని మరి కొంతమందిని ఖోఖో ఆటలాగ ఉపాధ్యాయులను విహారయాత్రకు వెళ్లిన వారి స్థానంలో అడ్డగోలుగా డిప్యూటేషన్ పై నియమించి మండలంలోని ఏ పాఠశాలలో కూడా విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన జరగకుండా చేశారని ఆరోపించారు. ఇంతమంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై నియమించడమనేది మండల విద్యాశాఖ అధికారికి తెలియకుండా జరిగే పని కాదన్నారు. మండలంలోని ఒక ఉపాధ్యాయ సంఘం నాయకత్వంలో వీరందరూ విహారయాత్రలకు వెళ్లారని, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల విధులకు సెలవులు పెట్టి వెళ్లాల్సిన ఆగత్యం ఏంటని ఆయన ప్రశ్నించారు.

# ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాల్సిందే : మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మిదేవి

## 4వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఎగ్జిబిషన్ 2025 గుత్తేదారు మున్సిపాలిటీకి బకాయి వున్న మొత్తం చెల్లించాల్సిందేనని మున్సిపల్ ఛైర్‌పర్సన్, ముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు తెలిపారు. గత 4 రోజులుగా మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా శనివారం 4వ రోజు ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మరియు మహిళ కౌన్సిలర్లు దీక్ష నిర్వహించారు. ఈ దీక్షికు సంఘీభావంగా మాజీ ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు దానమ్మ, ప్రొద్దుటూరు మండల మహిళా అధ్యక్షురాలు కందుల వాసంతి, రాజుపాలెం మండల మహిళా అధ్యక్షురాలు కానాల విజయలక్ష్మి, ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ మల్లెల రాజారాం రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలం మహిళా నాయకురాల్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాతిరెడ్డిపల్లిలో 104 వాహనం ఆకస్మిక తనిఖీ




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం లో తాతిరెడ్డిపల్లి సర్వీస్ పాయింట్ లో ఉన్న 104 వాహనాన్ని 104 జిల్లా మేనేజర్ శేష శాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనం లో ఉండే వైద్య సదుపాయలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన వివరించారు.అలాగే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదైనా మేజర్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. వాహనంలో అన్ని రికార్డుల మందుల లభ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది. ఎమ్మెల్యే హెచ్ పి ధనమ్మ, ఏఎన్ఎం, రమాదేవి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com

ఆదివారం 09 నవంబర్ 2025

## మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి విశేష స్పందన




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జార్జ్ కోరోనేషన్ క్లబ్ నందు శనివారం జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిలు పవిత్ర షంసుద్దీన్ ప్రారంభించారు. కడప ఉప విద్యాశాఖ అధికారి జి రాజగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నియోజకవర్గం నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయుటకై ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 26వ తేదీన అమరావతిలో జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధిగా పాల్గొంటారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ఆసిఫా (వైవిఎస్ మున్సిపల్ హై స్కూల్), పులివెందుల నియోజకవర్గం నుండి సలోని (జడ్పీహెచ్ఎస్ పులివెందుల), కడప నియోజకవర్గం నుండి రాజేశ్వరి (గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్), మైదుకూరు నియోజకవర్గం నుండి పి వీర ఉదయశ్రీ (జడ్పీహెచ్ఎస్ శెట్టివారివారిపల్లి), కమలాపురం నియోజకవర్గ నుండి తేజ నరసింహ చారి (జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ కమలాపురం), జమ్మలమడుగు నియోజకవర్గం నుండి సంగీత (జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఎర్రగుంట్ల), బద్వేల్ నియోజకవర్గం నుండి యోగ వర్షిత (కేజీబీవీ బి కోడూరు) ఎంపికైనట్లు కార్యక్రమం కోఆర్డినేటర్ రాజగోపాల్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి బత్తిని చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎంఈఓలు శోభారాణి సావిత్రమ్మ, మైలవరం ఎంఈఓ చిట్టిబాబు, నేతాజీ సోషల్ క్లబ్ కన్వీనర్ భాస్కరరావు, గురుకుమార్, షాబుద్దీన్, వెంకట్ రాజు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్

**జనాభా ప్రాతిపదికన చట్టసభలల్లో స్థానం కల్పించాలి**

**జనాభాలో సగభాగం ఉన్నా కటిక దరిద్రంలో బీసీలు**




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా వున్న బీసీలు రాజకీయంగా అత్యంత దారుణంగా వెనుకబడి వున్నారని, దాని కారణంగానే ఇప్పటికి బీసీలు ఆర్థికంగాను, సామాజికంగాను వెనుకబడి వున్నారన్నారు. చట్ట సభల్లో బిసి ల ప్రాధాన్యత ఉంటే, మన అభివృద్ధి కోసం అవసరమైన చట్టాలు చేసేందుకు ఆస్కారం వుంటుందన్నారు. బిసిలల్లో సరైన రాజకీయ చైతన్యం లేక వెనుకబడిన వర్గాలుగా మిగిలిపోతున్నామని, దశబ్దాలుగా బిసిల అభివృద్ధకి తమ ప్రభుత్వాలు, పార్టీలు కృషి చేస్తున్నాయని ఒట్టి మాటలు చెప్పడం తప్పా నిజంగా బిసిలా అభివృద్ధికి చేసింది ఏమి లేదన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాలల్లో 10 శాతంగా వుంటూ అగ్రకులలుగా చాలామని అయ్యే వారి చుట్టే రాజకీయాలు ఉండేట్లు చూసుకుంటూ, దేశంలోని పెద్ద పెద్ద వ్యాపారాలు, కాంట్రాక్టులు, ప్రాజెక్ట్ లు ఇలా దేశ ఆర్థిక వ్యవస్థ అంత వాల్ల చేతిలో పెట్టుకొని 10 శాతంగా వున్నా వాళ్ళే 90 శతంగా వున్నా మిగతా వారిని పాలిస్తున్నారన్నారు. బీసీలు ఇప్పటికి సరైన విద్య, వైద్యం జీవనోపాధి లేక దారుణ స్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉద్యోగలల్లో కూడా బీసీలు ఉన్నత స్థాయికి వెళ్లే స్థితి లేదన్నారు. అర కోర ఉద్యాగాలు చేసుకుంటూ వున్నారని, కేంద్ర, రాష్టలల్లో ఉన్నతస్థాయి ఉద్యాగలాల్లో అత్యల్పనంగా బీసీలు ఉన్నారన్నారు. దీనికి కారణం రాజకీయ చైతన్యమే ప్రధాన కారణం అన్నారు. బీసీలు రాజకీయం చైతన్యం కలిగి వుండీ చట్ట సభలల్లో ప్రధాన్యం ఉండడం వలన జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, వ్యాపారా రంగాలల్లో బిసి లకు న్యాయం జరిగేటట్లు చట్టాలు అవుతాయాన్నారు. బిసి లందరు చైతన్య వంతులయ్యి దేశంలో కులగన జరిగేందుకు ఉద్యమించాలని, రాజ్యాంగం బద్దంగా బిసి లకు విద్య, ఉద్యోగాలల్లో సమాన రిజర్వేషన్స్ కల్పించాలని ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.

## సెంట్రల్ కిచెన్ వద్దు.. వంట ఏజెన్సీ ముద్దు : ఏ.ఐ.టీ.యూ.సీ.నేతల పిలుపు

**కలసపాడు:మేజర్‌న్యూస్:** ఈనెల 10 న కలెక్టర్ ఆఫీస్ వద్ద వంట ఏజెన్సీల సమస్యలపై నిరసన ధర్నాకు కార్మికులు తరలిరావాలని వంట కార్మికులారా మేల్కొండి మన సమస్యలపై కలెక్టర్ ఆఫీస్ కి రండి అంటూ ఏఐటీయూసీ పిలుపు ఇచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, భోజన కార్మికుల జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుకమ్మ, సహాయ కార్యదర్శి కేశవ లు వంట ఏజెన్సీలకు సోమవారం 10వ తేదీ కలెక్టర్ ఆఫీసుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వంటలు కార్మికులు 23 సంవత్సరాల నుండి 1.25 పైసలు నుండి 9 రూపాయల వరకు ఒక పిల్లవాడికి ఇచ్చే విధంగా పోరాటాలు చేసి , పాలక ప్రభుత్వాలకు మొరపెట్టుకొని ఇప్పుడు పిల్లవాడికి రేట్లు పెరిగాయని సెంట్రల్ కిచెన్ పేరుతో బడా బాబులకు అప్పుజెప్పాలని ,రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్ణయం సరైన పద్ధతి కాదని, మొదట్లో వేల మందిని మహిళలను శ్రమ దోపిడి చేసి ఉచితంగా పనిచేయించుకొని 500 నుండి నెలకు 3000 రూపాయలు ఇస్తున్న తరుణంలో ఈరోజు సెంట్రల్ కిచెన్ పేరుతో కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్ల కోసం కక్కుర్తి పడి , అప్పటి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహిళలకు ఆసరా కల్పిస్తామని, భోజన కార్మికులను ఏర్పాటు చేసి మళ్లీ ఇప్పుడు మీరే కార్మికులను తొలగించాలనుకోవడం సమంజసం కాదు రాష్ట్రవ్యాప్తంగా 90 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న మహిళలను తొలగిస్తే మీ మెడకు మీరే ఉరితాడు వేసుకున్నట్లు అని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వేతనాలు పెంచండి, నెల నెల బిల్లులు అందించండి అని మొరపెట్టుకుంటే ఈరోజు కార్మికుల లేకుండా చేయాలని ఆలోచనను విరమించుకొని సెంట్రల్ కిచెన్ ను విరమించుకోవాలని ఈనెల 10వ తారీఖున కలెక్టర్ కార్యాలయముకు మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, తరలి రావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.

## వడ్డెరల సమస్యల పరిష్కారానికి కృషి

**నగర అధ్యక్షుడు సుబ్రమణ్యం**




కడప టౌన్, మేజర్ న్యూస్: వడ్డెర సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని రాయచోటి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం బీసీ భవన్ లో గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శీను, కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య సారథ్యంలో నగర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ నగర అధ్యక్షులు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వడ్డెరలకు రావలసిన రాయితీలను రాబట్టి వారి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాయచోటి రామకృష్ణ, బత్తల వెంకటేష్, బత్తల రమణ, గంప శివ, బండారు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## కోట్ల విలువైన భూములు ఎకరా 99 రూపాయలకే

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం**
**పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**

**పేదలకు విద్య వైద్యం దూరం చేస్తున్న కూటమి**
**ప్రభుత్వం సాయినాథ్ శర్మ**





కమలాపురం మేజర్‌న్యూస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కమలాపురం మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామంలో శనివారం స్థానిక వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మేలు కోసం, విద్య%-%వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోజు 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తెచ్చారు, అయితే, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం పేదలపై దాడి అని అన్నారు, కోట్ల రూపాయల విలువ ఉన్నా ప్రభుత్వ భూములను, సెంటు 99 పైసలకే ఎకరా 99 రూపాయలకే 66 ఏళ్ల లీజుకు ఇవ్వడం ప్రజా ద్రోహం అని ఆరోపించారు, పేదలకు రెండు సెంట్లు భూమి కూడా ఇవ్వలేని ప్రభుత్వం, ఇప్పుడు చంద్రబాబు అనుచరులకు కోట్ల విలువైన భూములు పంచిపెడుతోంది, ఇది ప్రభుత్వాన్ని ప్రైవేట్ చేతుల్లోకి బదలాయించడమే అన్నారు, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో విద్య, వైద్యం పేదలకు చేరువయ్యాయని, అమ్మఒడి, పెదలందరికీ ఇళ్లు, రైతులకు సహాయం, మహిళా సంఘాలకు బలపరచడం వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని వివరించారు, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పథకాలు ఆపేసి ప్రజల హక్కులను దోచేస్తోంది అని ఆరోపించారు, నవంబర్ 12న కమలాపురంలో భారీ ర్యాలీ జరుగుతుంది ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వరం ఎత్తాలని పిలుపునిచ్చారు, నవంబర్ 23 నాటికి కోటి సంతకాల సేకరణ పూర్తిచేసి గవర్నర్ ను కలవడం జరుగుతుంది, ఈ ఉద్యమం పేదల కోసం, రాష్ట్ర ప్రజల కోసం అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్ర ప్రజలకు ఎక్కడా మేలు జరగడం లేదు, చంద్రబాబు పాలనలో పేదలకు సంక్షేమం దూరమైంది, చదువుకునే పిల్లలకు అడ్డంకులు పెంచుతున్నారు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేదలకు విద్య దూరమవుతోందని విమర్శించారు, రాష్ట్ర ప్రజలు మోసపోవడం ఇక జరగదని అన్నారు, ప్రజలు జాగ్రత్తగా గమనిస్తున్నారు అని చంద్రబాబు పాలనకు తగిన గుణపాఠం చెప్తారన్నారు, పెద్దచెప్పలి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడంతో వందల మంది పాల్గొని మేము సంతకాలు పెడతామంటూ ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గుర్తు చేస్తూ సంతకాలు పెట్టడం సంతోషకరమని తెలిపారు, మరల మనకు మంచి రోజులు రావాలన్న పేద ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉండాలన్న వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి రావాలన్నారు,ఈ మండల వైసిపి కన్వీనర్ ఉత్తమ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ సాదిక్, వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఇస్మాయిల్, నామాల అరుణ, భవాని, నామాల రమేష్, చంటి, నాగరాజా ఆచారి, మర్రి సుబ్బన్న, చంద్రపాల్, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నామాల రాజా, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాలలో అధ్వాన్నంగా పారిశుధ్యం

## పట్టించుకోని అధికారులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్యం అద్వానంగా ఉంది. ఎక్కడ చూసినా గ్రామాల్లో మురుగునీరు చెత్తాచెదారాలు రోడ్లపైనే దర్శనమిస్తున్నాయి. దీంతో మురుగునీరు నుంచి వచ్చే దుర్వాసన ను భరించ లేకుండా ఉన్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి కాలువలు సైతం చెత్తాచెదారాలు పేరుక పోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగు నీరు చెత్తాచెదారాలు నిలువ ఉండడంతో విషపురుగులు కూడా సంచరిస్తున్నాయని వారు అంటున్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి అనేకమార్లు గ్రామాలలో పరిశుద్ధం అద్వాన్నంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లి కొత్తపల్లి మల్లికార్జునపురం కణంపల్లి గ్రామాలలో అద్వాన్నంగా పారిశుధ్యం తయారైంది గ్రామ ప్రజలు అన్నారు



# 40 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో రాబడిన సమాచారం మేరకు రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు తెలుసుకొని వీఆర్వో రవీంద్ర తో కలసి విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయగా 40 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ రేషన్ బియ్యం ను వీఆర్వో రవీంద్రకు అప్పగించి పంచనామా చేసి విచారణ జరుపుతున్నట్లు వారు తెలిపారు.

# ఆలుగు పారిన పెద్ద చెరువు.. ఆనందంలో రైతన్నలు

## పెద్ద చెరువు వద్ద గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన విజయమ్మ-రితీష్‌రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేలు లక్ష్మీపాలెం వద్ద ఉన్న పెద్ద చెరువుకు 1.5 టిఎంసి నీరు చేరి నిండుకుండలా మారి పెద్దచెరువు అలుగు పారడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వెంటనే విషయం తెలుసుకున్న గంగమ్మకు పూజలు చేసి హారతి ఇచ్చిన టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి, నీట్టి సంఘ ఆయకట్టు చైర్మను గంగమ్మకు హారతి ఇచ్చి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 200 చెరువులు ఉన్నాయని ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు 150 చెరువులు 12 నీటితో జలగలలాడుతున్నాయన్నారు మిగతా చెరువులు కూడా 50% పైబడి నీరు నిల్వచేరుకున్నాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత సంవత్సరములో నీరు లేక కరువుతో రైతన్నలు చాలా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని రైతన్నలు చేసిన పూజలతో దేవుని అనుగ్రహముతో బద్వేల్ నియోజకవర్గంలో దాదాపుగా ఉన్న చెరువులన్నీ నిండుకుండలా మారాయన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో రైతులను ఆదుకునే దిశగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే చెరువుల కింద ఉన్న పిల్ల కాలువలను ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు నేటి సంఘం పెద్ద తోము చిన్న తోముల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కేబుల్ వైర్లను త్వరగా రైతులకు రికవరీ చేయాలి

## లింగాల స్టేషన్‌లో నిరసన తెలిపిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమన్నోతుల గ్రామంలో బుధవారం రాత్రి వెయ్యి అడుగుల కేబుల్ దొంగలు దొరికిన విషయం అందరికీ తెలుస్తది. మళ్లీ శుక్రవారం రాత్రి మళ్లీ దాదాపు 25 మంది రైతులవి కేబుల్ కటింగ్ చేసి దొంగలించారని రైతులు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ విషయమై రైతులందరూ కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని పులివెందులలోని తన నివాసంలో శనివారం ఉదయం కలిసి రైతుల తమ గోడు వెళ్ళబుచుకున్నారు. దీంతో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి శనివారం లింగాల పోలీస్ రేషన్ వద్దకు వచ్చి ఎస్సై అనిల్ కుమార్ కలిసి ఇటీవల జరుగుతున్న కేబుల్ దొంగతనాల పై చర్చించారు. అలాగే ఈ దొంగతనాలపై జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్‌తో కూడా ఫోన్లో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడి వీలైనంత త్వరగా దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సంఘటనపై స్టేషన్ వద్ద రైతులతో కలిసి ఎంపీ అవినాష్ రెడ్డి ధర్నా చేయగా ఎస్సై అనిల్ కుమార్ రెండు రోజుల్లో దొంగలను అదుపులోకి తీసుకొని చట్టప్రకారం చర్యలు చేపడతామని ఎంపీ అవినాష్ రెడ్డికి హామీ ఇవ్వడంతో ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతుల వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లను దొంగలు చోరీ చేయడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరటి పంటలకు ధరలు లేక రైతన్నల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. దీనికి తోడు రైతుల మోటార్ల వద్ద కేబుల్ కట్ చేసుకుని దొంగలు ఎత్తుకెళ్తే రైతుల పరిస్థితి ఎలా అని నిలదీశారు. రైతుల కేబుల్ వైర్లను తస్కరించడంతో రైతుల బాధ చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా కేబుల్ వైర్లు దొంగలను పట్టుకుని కేబుల్ వైర్లను రికవరీ చేయాలని అలాగే కేబుల్ వైర్లలోని రాగి వైరుని కొన్న వారిని కూడా అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకున్నట్లయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. కేబుల్ వైర్ పైన రైతులకు నష్టపరిహారం కూడా అందాల పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో లింగాల మండలం వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్ బాబూరెడ్డి, పులివెందుల నియోజకవర్గ రైతువిభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోమనూతల సర్పంచ్ పుల్లారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెంచుతాయి

## పులివెందులలో ఉత్సాహభరితంగా 35వ సబ్ జూనియర్ కబడీ ఛాంపియన్షిప్
## క్వార్టర్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణంలో 35వ సబ్ జూనియర్ బాలురు, బాలికల కబడీ ఛాంపియన్షిప్ క్వార్టర్ ఫైనల్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి క్రీడాకారులతో మాట్లాడి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం పెంపొందుతుందని, క్రీడలు యువతను సానుకూల దిశగా నడిపిస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి యువకుడు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం క్రీడాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. అంతకుముందు ఆయన క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మొత్తం 52 జట్లు పాల్గొనడం విశేషం. పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచలి శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్ రావు కడప జిల్లా కబడీ అసోసియేషన్ అధ్యక్షులు గురు శేఖర్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య , శ్రావణి , సునీల్ కడప స్కూల్



గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి తాళ్ళపల్లి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, శ్రీ ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,